# మీ ప్రాంత బిడ్డను .. ఆశీర్వదించండి

- అక్కున చేర్చుకోండి.. అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా
- జనగామ పట్టణంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసిన రాజేశ్వర్‌రెడ్డి


జనగామ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఓట్లడుగుతున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : గెలుపే లక్ష్యంగా.. ఇప్పటికే పల్లెపల్లె చుట్టేసిన జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి రెండురోజులుగా జనగామ పట్టణంలోని వార్డుల్లో ప్రతి వీధికి వెళ్లి జనంతో మమేకమవుతూ ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకుంటున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రజల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కేసీఆర్ సారు సీఎంగా బీఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రచారాన్ని హోరెత్తిసున్నారు. 'మీ ప్రాంత బిడ్డను నేను.. ఆదరించి అక్కున చేర్చుకొని గెలిపిస్తే రుణం తీర్చుకుంటా' అంటూ పట్టణ వార్డుల్లో ప్రతి గుమ్మం తడుతూ అభ్యర్థిస్తున్నారు. బజ్జీలు వేస్తూ.. ఇస్త్రీ చేస్తూ వినూత్న ప్రచారంతో గులాబీ కార్యకర్తలను ఉత్తేజపరుస్తున్న పల్లాకు కాలనీల్లో మహిళలు తమ ఇళ్ల ముందు స్వాగత ముగ్గులు వేసి మంగళ హారతులు పట్టి బొట్టుపెట్టి దీవెన అందిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి అనూహ్య స్పందన లభిస్తుండడంతో గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం నెలకొన్నది. బుధవారం జిల్లా కేంద్రంలోని 2, 3, 4, 22 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, పగిడిపాటి సుధ, బాల్దె కమలమ్మ ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచారంలో భాగంగా రాజేశ్వర్‌రెడ్డి పాదయాత్రగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల జై కేసీఆర్.. జై పల్లా.. జయహో బీఆర్ఎస్ అంటూ నినాదాలతో అపూర్వమైన స్పందన లభించింది. ప్రతి ఇంటికెళ్లి తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ అందించిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందిస్తూ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన సీఎం కేసీఆర్‌ను దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తనను భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తే జనగామను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.

**జనగామను అద్దంలా అభివృద్ధి చేస్తా..**

పెద్దసారుకు దగ్గరగా ఉండే తనను ఎన్నికల్లో గెలిపిస్తే జనగామను అద్దంలా చేస్తా.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే జనగామ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో తలమానికంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ దళిత, మైనార్టీ, రైతాంగ వ్యతిరేక బీజేపీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ చేతిలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సురక్షితంగా ఉంటుందని ఆయనే శ్రీరామరక్ష అని అన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో జనగామ ఎట్లుండె.. తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి మీ కండ్ల ముందున్నది.. నన్ను గెలిపిస్తే మరింత అద్భుతమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మీరు ఆశీర్వదిస్తే సిద్దిపేట, సిరిసిల్లతో పోటీ పడేలా నియోకవర్గంతోపాటు జనగామ, చేర్యాల మున్సిపాల్టీలను మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి సాధించిందని, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. జనగామ బీఆర్ఎస్ అడ్డా అని 2001లోనే ఇక్కడ ప్రతీ మండలంలో గులాబీజెండా ఎగిరిన గడ్డ అని ఆయన పేర్కొన్నారు.


ఈవీఎంలు భద్రపర్చే గోదామును పరిశీలిస్తున్న శివలింగయ్య

## ఎన్నికల విధుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య**

జనగామ చౌరస్తా, నవంబర్ 1 : ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల విభాగం సిబ్బంది, సహాయ ఎన్నికల అధికారి సుహాసినితో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న కలెక్టరేట్ రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే విభాగాల వారీగా పీవోలు, ఏపీవోలను నియమించడం జరిగిందన్నారు. వారికి కేటాయించిన పనులు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలని తెలిపారు. రోజువారీ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉద్యోగులు సాధారణ సెలవులు పెట్టకూడదని కోరారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్, సర్వేలెన్స్ సిస్టం, మీడియా సెంటర్, ఎన్నికల విభాగం హెల్ప్ లైన్ కేంద్రం నిరంతరం పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ గోదాంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) భద్రపర్చే ప్రదేశాలను శివలింగయ్య సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న గుగులోత్ భాస్కర్

## గుగులోత్ భాస్కర్‌కు ఓయూ డాక్టరేట్

దేవరుప్పుల, నవంబర్ 1: మండలంలోని పెదతండా గ్రామానికి చెందిన గుగులోత్ భాస్కర్‌కు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83 స్నాతకోత్సవ వేడుకల్లో డాక్టరేట్ లభించింది. మంగళవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో డాక్టరేట్‌ను అందించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి పర్ఫార్మెన్స్ అనిలిసిస్ ఆఫ్ సిగ్నల్ ఇంటిగ్రిటీ ఫర్ కార్బన్ నానోట్యూబ్ ఆన్ చిప్‌వీఎల్ఎస్ఐ ఇంటర్‌కనెక్ట్ యూజింగ్ మల్టీ రెసల్యూషన్‌టైం డొమైన్ టెక్నిక్ అనే అంశంపై గుగులోత్ భాస్కర్ పరిశోధన పత్రం అందించారు. ఈ నేపథ్యంలో ఓయూ వైస్ చాన్సిలర్ రవీందర్ యాదవ్ డాక్టరేట్‌ను భాస్కర్‌కు ప్రదానం చేశారు. కాగా ఈ పరిశోధన ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో జరిగింది, భాస్కర్ అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు. అంతర్జాతీయ రీసెర్చ్ జర్నల్స్‌లో వ్యాసాలు రాశారు. ఈ సందర్భంగా గుగులోత్ భాస్కర్‌ను స్థానికులు అభినందించారు

## నేడు గ్రామాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలు

రఘునాథపల్లి నవంబర్ 1 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఈ నెల 2న గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారని జడ్పీటీసీ బొల్లం అజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. గురువారం రామన్నగూడెం, కోడూరు, గబ్బెట, కన్నాయపల్లి, మల్లంపల్లి, శివాజీనగర్, కంచనపల్లిలో నిర్వహించే సమావేశాలకు మండలంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, శ్రేణులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు దొనికెల రమాదేవి, కావటి రాజయ్య, జేరిపోతుల మహేందర్, శాగ నాగరాజు, శాగ సురేశ్, శివరాత్రి రాజు, దుబ్బాక హరీశ్‌గౌడ్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.


నెల్లుట్లలో ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి స్వాగతం పలుకుతున్న ప్రజలు


వడిచర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

# బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

- సీఎం కేసీఆర్ విప్లవాత్మక సంస్కరణలతో నెల్లుట్లకు జాతీయ అవార్డు
- బీఆర్ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

లింగాలఘనపురం; నవంబర్ 1 : పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో చేపట్టిన సంస్కరణలతో నెల్లుట్లకు జాతీయ అవార్డు వచ్చిందని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నెల్లుట్ల, పటేలుగూడెం, నవాబుపేట, వడిచర్ల, నేలపోగుల, వనపర్తి, కొత్తపెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు మోటె వీరస్వామి, కరుణాకర్, రాము, దూసరి వెంకన్న,యాదగిరి, రాజశేకర్‌రెడ్డి, దూసరి గణపతిల అధ్యక్షతన బుధవారం జరిగిన ఆత్మీయ సమావేశాల్లో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలతో నెల్లుట్లకు రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డు లభించిందన్నారు. ఇప్పటి వరకూ లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాలకు ఎమ్మెల్యేగా సేవ చేసే అవకాశం తనకు లభించలేదన్నారు. ఒక్కసారి అవకాశమిచ్చి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నిస్వార్ధంగా సేవ చేసి, అవినీతిరహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్నదే తన ఎజెండా అన్నారు. నియోజకవర్గ ఓటర్ల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగం కలుగకుండా, వారి విలువ పెంచేలా కృషి చేస్తానని కడియం శ్రీహరి అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైతే నెల్లుట్ల చెరువును సుందరీకరిస్తానన్నారు. ప్రస్తుతం జనగామ పట్టణం నుంచి నెల్లుట్ల చెరువులోకి వస్తున్న మురుగునీరును పైపు లైన్ ద్వారా వేరు చేస్తానన్నారు. నెల్లుట్ల వాగుపై చెక్ డ్యామ్ నిర్మింప జేస్తానన్నారు. పటేలుగూడెం, నవాబుపేట రైతులకు సాగు నీటి సౌకర్యం కలిగిస్తానన్నారు. వడిచర్ల వడ్డెరకాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, నవాబుపేట శ్రీకోదండరామస్వామి ఆలయానికి కామన్‌గుడ్‌ఫండ్(సీజీఎఫ్)నుంచి రూ.2.30 కోట్లను మంజూరు చేయించి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. నేలపోగుల, వనపర్తి, కొత్తపెల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తానన్నారు.

**కాంగ్రెస్ నేతలు మాటలు నమ్మొద్దు**

ఎన్నికలు సమీపించడంతో మాయమాటలు చెప్పేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ప్రజలను కోరారు. రైతుబంధు, పంట రుణాల మాఫీ, దళితబంధు, గొర్రెల పంపిణీ పథకాలకు నగదు బదిలీ నిలిపి వేయాలని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్ వైపు ఉన్నారని, విపక్షాల మాటలను ప్రజలు నమ్మరని వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కడియం శ్రీహరి కోరారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డి, నర్సింగ్ రామకృష్ణ, గుర్రం బాలరాజుగౌడ్, నల్ల మైసయ్య, గొరిగె మల్లయ్య, గోసంగి కిష్టయ్య, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, బొల్లంపల్లి నాగేందర్, గుర్రం యాదగిరి, వంగ నాగరాజు, గాడిపెల్లి శ్రీనివాస్, దూసరి గణపతి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గండి యాదగిరి, గుగ్గిళ్ల హరికృష్ణ, ఏదునూరి వీరన్న, కేమిడి యాదగిరి, గణేశ్, దూసరి సోమనర్సయ్య, బోయిని రాజు, తీగల సిద్ధుగౌడ్, కూకట్ల మల్లయ్య, గండి శ్రీనివాస్, జగ్గం ఆనంద్, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, కడారి కృష్ణ, ఉంగరాల శ్రీధర్, గోలి రాజు, మేడె తిరుమల్, గట్టగల్ల శ్రీహరి, తుంగ స్రవంతి నాగరాజు, గాదెపాక విష్ణు, కొత్తకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.